A అడల్ట్స్ ఓన్లీ కథ!

# మాలిన్యం

**ఎమ్. నాగలక్ష్మి**

సూరజ్ కంప్యూటర్ ఓపెన్ చేసి ఇ-మెయిల్స్ చెక్ చేస్తున్నాడు. రోజూ ఒకటో, రెండో ఇ-మెయిల్స్ వస్తూనే ఉంటాయి. అవే గల్ఫ్‌లో ఉన్న సూరజ్‌ని ఇండియాతో కలుపుతూ దూరంగా ఉన్నా న్నా భావనని దూరం చేస్తాయి.

''సూరజ్ హాయ్, నేను ఇప్పుడు ముంబాయిలో ఉంటున్నాను. ఈసారి ఇండియా వచ్చినప్పుడు నాతో ఓ రోజు ఉండి వెళ్ళాలి సుమా, చాలా రోజులయింది కదూ మనం కలుసుకొని''-

రఘు మెస్సేజ్ చూసి 'వండ్రఫుల్' అనుకున్నాడు సూరజ్.

రఘు, సూరజ్ చిన్ననాటి క్లాస్‌మేట్స్, మంచి స్నేహితులు. ఇంటర్ వరకు కలిసే చదువుకున్నారు. ఇంటర్ తర్వాత సూరజ్ డిప్లమోకి వెళ్తే, రఘు బీకామ్ చదివి బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ముంబయిలో రఘు ఉంటే తన ప్రాబ్లం సగం సాల్వ్ అయినట్టే సూరజ్ సంతోషంగా అనుకున్నాడు. సూరజ్‌ది ఒక నెల పనిచేస్తే పదిహేను రోజులు ఇండియా వచ్చే ఉద్యోగం. అందుకని తరచూ వస్తూనే ఉంటాడు. ముంబయిలో ఓ పూటో, ఒక్కోసారి ఓ రోజో నెక్స్ట్ ఫ్లైట్ కోసం ఉండిపోవాల్సి వస్తుంది. ఒక్కోసారి చాలా బోర్ అన్పిస్తుంది రఘు ఉంటే ఎలాగో కాలక్షేపం చెయ్యొచ్చు. ''పది రోజుల్లో వస్తున్నాను. ఎయిర్ పోర్ట్‌రా'' అంటూ తన ఫ్లయిట్ నెంబర్, టైము, తేదీ అన్నీ వివరంగా రిటర్న్ మెస్సేజ్‌లో పంపించేశాడు.

''ఇంకో ఏడాది వరకూ పెళ్ళి మాట ఎత్తకండి. ఫ్యామిలీ అకామడేషన్ వస్తే వెళ్ళి చేసుకుంటాను'' ఇంటికి కూడా మెస్సేజ్ పంపించి ఫ్యాక్టరీకి బయలుదేరి వెళ్ళాడు సూరజ్.

★ ★ ★

రఘుని ఎయిర్‌పోర్ట్‌లో చూడగానే ప్రాణం లేచి వచ్చింది సూరజ్‌కి. ఇద్దరూ టాక్సీలో కబుర్లు చెప్పుకుంటూ రఘు ఫ్లాట్‌కి చేరుకున్నారు. సూరజ్ జోళ్ళు విప్పి పారేసి తిన్నగా బెడ్ మీద వాలిపోయాడు.

''టీవీ బెడ్‌రూమ్‌లో ఉంటే బావుండేది రా. కాస్సేపు రిలాక్స్ అవుతూ చూసేవాడిని''

''నువ్వు స్నానం చేస్తావా? లేకపోతే నేను చేసి రానా?'' రఘు బట్టలు మార్చుకుంటూ అడిగాడు.

''నేను కాస్సేపు రెస్ట్ తీసుకుంటాను. నువ్వు చేసెయ్యి''

రఘు ఫోన్ ఎత్తి ఎవరికో ఫోన్ చేశాడు.

''హలో మనవాడే... ఓ.కె. థాంక్యూ''

''ఇదిగో నీ రిలాక్సేషన్..హేవ్ ఎ గుడ్ టైమ్'' ఆశ్చర్యకంగా చూస్తున్న సూరజ్ చేతిలో రిసీవర్ పెట్టి బాత్రూమ్‌లోకి దూరిపోయాడు రఘు.

''ఎవరై ఉంటారబ్బా.. తన ఫ్రెండ్స్ ఇంకెవరైనా ముంబాయిలో ఉన్నారా?'' అనుకుంటూనే ''హలో'' అన్నాడు.


''హలో... నా పేరు అహల్య.. మీరు..''

అహల్య..ఎవరీ అహల్య..గొంతు బావుంది. ఈ రఘుగాడు వాళ్ళ చుట్టాల మ్మాయినెవరినైనా తనకంటగట్టాలని చూడటం లేదు కదా?

''హలో..హలో..మీ పేరు చెప్పదలుచుకో లేదా..''

''అబ్బే..అదేం కాదు నా పేరు..సూ..సూ..సూ..''

''ఇంక కష్టపడకండి..నేనూహించగలను సుబ్బారావు''



గారూ..'' అవతలి నుండి పకపక న (వ్వు)తున్న శబ్దం తెరలు తెరలుగా సూరజ్ కర్ణపు టాల్ని తాకుతోంది.

సూరజ్‌కి ఒళ్ళు మండిపోయిం(ది). ఆంధ్రదేశంలో ఎంత (ప్రతి ఏ)గాడో మనిషి పేరూ సుబ్బారావైతే మాత్రం... ఇ(ంత) తన ముచ్చటైన పేరుని సుబ్బా(రా)వని మార్చేయటమేనా?

''హలో..మీరనుకున్నట్టు నా పే(రు) సుబ్బారావుగారు..'' కొం(చె)ం కోపంగానే అన్నాడు సూరజ్.

''కాదా?..పోనీండి..మీ పేరేదైన మీరు మాత్రం బుచ్చిబ్బాయే'' అవతలి వైపు నుంచి మళ్ళీ కదిలి కదిలి నవ్వుతున్న (శ)బ్దం.

''మళ్ళీ..ఈ బుచ్చిబ్బాయి ఎవ(రు)?'' సూరజ్ అయోమయం(గా) అడిగాడు.

''బుచ్చిబ్బాయి ఎవరో ఇప్పుడు (మీ)కు వివరించలేను గానీ..బుచ్చి(బ్బా)యిమీద ఓ జోక్ చెప్తా వినండి''

అవతలి వైపు నుంచి వినవస్తున్న (జో)కని నిర్ఘాంతపోతూ విన్నాడు సూరజ్.

''హలో..హలో..హల్లో హలో''

''హలో'' నోరు పెగల్చుకుంటూ అన్నాడు సూరజ్.

''అమ్మయ్య..అటు వైపు మీరేమ (న్నా)ర్యారో, లేకపోతే డెడ్‌ఫోన్‌లో మాట్లాడుతున్నానేమో అనుకుంటున్నాను. నవ్వకపోతే పోనీండి..మధ్య మధ్య ఊ..(అ)నయినా అనండి. అన్నట్టు డెడ్‌ఫోన్ మీద ఓ (జో)కు గుర్తొచ్చింది. చెప్పనా'' ఫో(న్ నుం)చి మెత్తగా, మత్తుగా, హస్కీగా ఉన్న ఆ (కం)ఠం ఇంకో జోక్ వినిపిస్తోంది.

సూరజ్‌కి మెల్లి మెల్లిగా అర్థమవు(తో)ంది. రఘు ఏం చేశాడో..ఫోన్ సెక్స్ గురించి విన్నాడు. గానీ ఇదే మొదటిసారి ఇలా వినడం.

''హలో...మళ్ళీ పడిపోయారా?

సూరజ్‌కి అనుకోకుండా నవ్వు వ(చ్చే)సింది అటువైపు నుంచి అడుగుతున్న తీరుకి.

''పోన్లెండి. జోక్‌కి నవ్వకపోయినా (దే)నికైనా నవ్వేరు. ఇంకో అయిదు నిమిషాలు ఉ(న్నా)రే మీరే మైనా మాట్లాడకూడదూ... లేకపోతే నే ఇంకో జోక్ చెప్పనా?''

ఏం చెప్పకుండా తన చేతిలో ఫోన్ పెట్టి బాత్రూమ్‌లో దూరిన రఘుమీద కోపం ముంచుకు వస్తోంది సూరజ్‌కి.

''హలో''

''హలో''

''మీరు షాక్ నుంచి తేరుకున్నాకా మాట్లాడాలనిపిస్తే మళ్ళీ ఫోన్ చెయ్యం(డి) బై'' అవతలి నుంచి ఫోన్ డిస్కనెక్ట్ అయింది. సూరజ్ ఫోన్ పక్కన పెట్టి అలాగే ఆలోచిస్తూ పడుకున్నాడు.

''ఎలా ఉంది ఫోన్ ఛాట్...'' రఘు (త)ల తుడుచుకుంటూ బాత్రూమ్‌లోంచి బ(య)టికి వచ్చాడు. సూరజ్‌కి మళ్ళీ కోపం ముం(చు)కొచ్చింది.

''ముంబయి వచ్చి గొప్ప గ్రంథసాం(గు)డివైపోయావన్న మాట..''

''ఎయిడ్స్ పుణ్యమా అని ఆ వీలు (కలి)గింది. ఏదో ఇలా చిన్న చిన్న సరదాలు..ఇంతకీ ఎలా (ఉ)ంది ఈ అనుభవం?''

''నా మొహంలా ఉంది. ముందు చె(ప్పా)క్కరలేదా.



ఇదేం పిచ్చిగోలరా బాబూ అనుకున్నాను'' సూరజ్ తనూ స్నానానికి వెళ్ళడానికి రెడీ అవుతూ అన్నాడు.

''సారీ రా..చెబితే థ్రిల్ పోతుందనుకున్నాను''

★ ★ ★

మర్నాడు రఘు కొంచెం సేపు ఆఫీస్‌కి వెళ్ళి వచ్చేస్తానంటూ వెళుతూ ఓ ఫోన్ నెంబర్ చేతిలో పెట్టాడు. ''నిన్నటి అమ్మాయితో మాట్లాడాలంటే మాట్లాడచ్చు. ఇంకెవరైనా కావాలన్నా హిందీ, ఇంగ్లీష్... నీ ఇష్టం..''

సూరజ్ చాలాసేపు ఫోన్ నెంబర్ ఉన్న కాయితం వైపు చూస్తూండిపోయాడు. ఆఖరికి అప్రయత్నంగా ఫోన్ ఎత్తాడు. ఆ తర్వాత సూరజ్‌కి ముంబయి వచ్చినప్పుడల్లా అహల్యకి ఫోన్ చెయ్యటం అలవాటయిపోయింది.

''అమ్మాయి చందనపు బొమ్మలా ఉంది. ఇంట్లో అందరికీ నచ్చింది. ఇంక నువ్వు 'ఊ' అంటే 'ఎస్' చెప్పేసి ముహూర్తం పెట్టుకుందాం'' శకుంతల అనన్య ఫొటో చూపిస్తూ అంది.

అనన్య ఫొటో చూడగానే సూరజ్ పెదవులు విచ్చుకున్నాయి. చాలా బావుంది. ఇంక సాయంత్రం ఓసారి ప్రత్యక్షంగా చూసేసి పెళ్ళి చేసుకుని తీసికెళ్ళిపోవడమే.

పెళ్ళివారిని సాదరంగా ఆహ్వానించి మర్యాదలు చేశారు ఆడపెళ్ళివారు.

ఫొటోలోకన్నా చాలా బావుంది అనన్య. సూరజ్ మనసు ఉప్పొంగిపోయింది ఆనందంతో. లాంఛనంగా ఏవో ప్రశ్నలు వేస్తున్నారు శకుంతలా, నారాయణమూర్తీ. అనన్య మెల్లిగా జవాబులు ఇస్తోంది. సూరజ్‌కి మెత్తగా, మృదువుగా ఉన్న ఆ కంఠం ఎక్కడో విన్నట్టు అనిపిస్తోంది.

ఎక్కడ విన్నాడు?

''నువ్వేమయినా అడగాలంటే అడగరా..'' శకుంతల సూరజ్‌తో అంది.

''వికెట్ ఎప్పుడో పడిపోయింది. ఇంకేం అడుగుతారు పెళ్ళి కొడుకు గారు..''

అనన్య కజిన్ బ్రదర్ జోక్ కట్ చేస్తూంటే అందరూ గొల్లున నవ్వారు.

## మాళవిక స్పెషాలిటీ

**'చాలాబాగుంది' సినిమాలో మాళవికను చూసిన ప్రేక్షకులు ఆమె చాలా బాగుంది అని మెచ్చుకున్నారు. కానీ హీరోయిన్‌గా చెప్పుకోదగిన స్థాయిలో ఆమె నిలబడలేకపోయింది. ఇందుకు మాళవిక- 'నాది ప్రత్యేకమైన నటన, అందం. అందుకనే చిత్రపరిశ్రమ నన్ను గుర్తించింది. తెలుగులో మంచి హీరోయిన్‌గా పేరు తెచ్చుకోవాలన్నదే నా ఆశ' అంటోంది.**

**-మానస**

సూరజ్ వంక ఓరగా చూస్తూ అనన్య కూడా కిసుక్కున నవ్వింది.

సూరజ్ తనని తను కంట్రోల్ చేసుకోకపోతే సోఫాలో అర అడుగు ఎగిరి ఉండేవాడే. ''గుర్తువచ్చింది ఈ అమ్మాయి... అహల్య..ముంబయిలో అహల్య..అనకాపల్లిలో అనన్య..చాలా బావుంది'' సూరజ్ లోలోపల అనుకున్నాడు.

''జాబ్ ఏమైనా చేస్తున్నారా?'' సూరజ్ అడిగాడు.


అనన్య మొహం పాలిపోవడం ఒ -
సూరజ్ తప్ప ఎవ్వరూ గమనించలే .

''ప్రస్తుతం ఏం చేయటం లేదు ఆమధ్య రెండేళ్ళు ఇంట్లో పరిస్థితి ముంబయిలో ఉద్యోగం చేసింది. న గు నెలల క్రితం రిజైన్ చేసి వచ్చేసింది'' నన్య పెదనాన్నగారు అన్నారు.

''దట్స్ ఇట్'' సూరజ్ తను అ కుం టున్నది నిజమని కన్‌ఫర్మ్ చేసుకున్న డు.

''ముహూర్తం పెట్టించమని చె నా'' శకుంతల మెల్లిగా అడిగింది.

''ఇంటికి వెళ్ళి కబురు చేద్దాం మ్మా. ఇప్పుడేం మాట్లాడద్దు''




★ ★ ★

అనన్య నచ్చలేదు అంటున్న సు రజ్‌ని వింతగా చూశారు శకుంతలా, నారాయణ మూర్తి.

''అదేంట్రా... పిల్లబావుంటే చ న్నావని, బీదవాళ్ళైనా ఈ పిల్ల నీకు నచ్చుతుం దనుకున్నాం. మొదటిసారి చూసిన డే ఇంచుమించు ఖాయం అన్నట్టు మాట్లాడు కున్నాం. ఇంతకన్న అందమైన పిల్ల రకడం మాత్రం కల్ల..'' శకుంతల విసుగ్గా అంది.

''పిల్ల నెమ్మదయిందీ, చురుక నదీ అనీ అందరూ అన్నారు''

''ఈ సంబంధం మాత్రం వద్ద మ్మ'' తల్లిదండ్రులకి ఎలా చెప్పాలో సూరజ్‌కి అర్థం కాలేదు.

వాళ్ళకి వద్దని ఎలా చెప్పాలో అ కావటం లేదు.

నారాయణమూర్తి తలపట్టుకున్నారు.

''బాగా ఆలోచించుకోరా. రెండ్రోజులు ఎలాగో దాటవేద్దాం..''

★ ★ ★

''హలో..!''

''ఎవరో ఫోన్ ఎత్తగానే పెట్టేస్తున్నారు పొద్దుట్నించీ..నేనలా బజారు దాకా వెళ్ళొస్తా మీరు ఆలోచించండి'' నారాయణమూర్తి చెప్పులు వేసుకుని బయటికి వెళ్ళిపోయారు. శకుంతల వంటపనిలో మునిగిపోయింది.

''హలో''

''నేను.. అహ.. అనన్యని..ప్లీజ్ పదకొండు గంటలకి ఒక్కసారి అప్సరా హోటల్‌కి రండి ఎదురు చూస్తూంటాను. ప్లీజ్ తప్పకుండా రండి'' అవతలి నుంచి సూరజ్ ఏం జవాబు చెప్పాలో అనుకునే లోపలే డిస్కనెక్ట్ అయింది.

సూరజ్‌కి ఇబ్బందిగా అన్పిస్తోంది. ఎందుకు ఫోన్ చేసినట్టు? వెళ్ళాలా? వద్దా? బయటికి బయల్దేరిన సూరజ్‌ని చూసింది శకుంతల ''అన్నం పెడ్తున్నానురా ఇప్పుడెక్కడికి. నాన్నగారు కూడా వచ్చేశారు''


''ఇప్పుడే..ఇప్పుడే వచ్చేస్తానమ్మా'' సూరజ్ బయటికి నడుస్తూ అన్నాడు.

అప్సరా హోటల్ ముందు గులాబీరంగు చీర, అదే రంగు జాకెట్టులో వారగా పడుతున్న సూర్యకాంతిలో మిలమిలా అప్సరసలా మెరుస్తూ కన్పించింది అనన్య.

''వచ్చినందుకు థాంక్స్'' సూరజ్ దగ్గరికి రాగానే అంది అనన్య.

ఇద్దరూ హోటల్ లోపలికి నడిచి ఓ మూలగా ఉన్న టేబుల్ దగ్గర కూర్చున్నారు.


డా. కంభంపాటి
స్వయం ప్రకాష్
ఎం.డి.(ఆయుర్వేద)
సెక్సాలజిస్ట్ & ఇన్‌ఫర్టిలిటీ స్పెషలిస్ట్
(అమెరికాలో ప్రొ.జాన్‌మనీ వద్ద శిక్షణ పొందారు)
ప్రతి బుధవారం
రాఫ్ కల్పాఫార్మా,41-3-23,కృష్ణలంక,
బియ్యం కొట్ల బజార్ సెంటర్ వద్ద,విజయవాడ,
ఫోన్:521761 (ఉదయం 9 నుంచి రాత్రి 9గంటల వరకు)
హైదరాబాద్ క్లినిక్ + ఉత్తరాలు రాయాల్సిన చిరునామా:-
118-అమృతవిల్లే, యశోదాహాస్పటల్‌ఎదురుగా, రాజ్‌భవన్ రోడ్,
సోమాజీగూడ,హైదరాబాద్-82 (గురు, శుక్ర,శని, ఆది,సోమ, మంగళ వారాలు)
ఫోన్: 3322884,3328854 సెల్:98490-29947
E-Mail: swayamk @ hd2.vsnl.net.in aducation@hotmail.com
Aద్యుకేషన్ పుస్తకం వెల రూ.75/- మగవారిలో సంతానలేమి పుస్తకం వెల రూ.27/-
విడుదలయ్యాయి. కావలసినవారు పై అడ్రసుకి M.O. చెయ్యండి.
డాక్టర్ గారి శీర్షికలు వార్త దిన పత్రిక ఆదివారం అనుబంధంలో 'నవీన కామసూత్ర', చిత్రం సినీ వార పత్రికలో 'సృష్టి, సరాగాలులో 'దాంపత్య జీవనం'గా వస్తున్నాయి. పాఠకులూ,సలహాలు కావలసినవారు చదువగలరు.
సాగ్నోసిస్ పరీక్ష. రిజిస్కాన్ పరీక్ష లభించును.


ప్రఖ్యాత సెక్సాలజిస్ట్
డా. కంభంపాటి స్వయంప్రకాష్‌చే
రూపొందించబడింది
మగవారికి మాత్రమే
శరీరంలో శక్తికి
సంసారంలో అనురక్తికి
కె.కె.ఫోర్ట్


ఆయుర్వేదంలోని అత్యుత్తమ
వాజీకరణౌషధాలు కలిపి
తయారు చెయ్యబడింది.
కల్పాఫార్మా
ఫోన్: 3322884, 3328854 సెల్: 98490 29947

సూరజ్ రెండు కాఫీలకి ఆర్డర్ ఇచ్చాడు.

సూరజ్ కాఫీ సిప్ చేస్తూ నన్య వంక చూశాడు, ఏం చెప్పాలో చెప్ప అన్నట్టు.

''నేను మిమ్మల్ని నన్ను ళ్ళి చేసు కోండి అని అర్థించడానికి రా ను. నేను చేసింది ఒప్పు అని సమర్థించ వడానికీ రాలేదు. రెండేళ్ళ క్రితం మా ంటి పరి స్థితి నన్ను తప్పు, ఒప్పు ఆల ంచుకునే స్థితిలో ఉంచలేదు. ముందు య్యి, వెనుక నుయ్యి లాంటి స్థితి. న్నకి ఉద్యోగం పోయి పక్షవాత రో . తమ్ముడు, చెల్లెలు కాలేజీల్లో . ఉన్న కాస్త పొలం దాయాదుల తగాదాల్లో ఇరు




గారు పోయిన దుఃఖంలోంచి మా అమ్మ ఇంకా తేరుకోలేదు. ఇంకో షాక్ ఆవిడని కూడా ఈ లోకంలోంచి తీసికెళ్ళిపోతుంది. అందుకే ప్లీజ్ అర్థం చేసుకోండి'' అనన్య కర్చీఫ్‌తో మెల్లిగా కళ్లు అద్దుకుంది లేచి వెళ్ళ డానికి సిద్ధమవుతూ.

''కాఫీ తీసుకోండి''

''వద్దు థాంక్స్''

''నేను బస్టాండ్‌లో దిగబెట్టనా?'' సూరజ్ నోట్లోంచి అప్రయత్నంగా వచ్చాయా మాటలు.

''వద్దు. నేను వెళ్ళిపోగలను'' అనన్య మెల్లిగా నడుచుకుంటూ వెళ్ళిపోతూంటే సూరజ్ అలాగే చూస్తూండిపోయాడు.

## లక్కీ ఆర్తి


**కొంతమంది ఇంట గె ి రచ్చ గెలుస్తారు. మరికొంతమంది రచ్చగెలిచి ఇంట గెలవడానికి ప్రయత్ని స్తారు. ఆర్తీ అగర్వాల్ హిందీ చిత్రాల్లో తన అదృ ష్టాన్ని పరీక్షించుకుందామని బాలీవుడ్‌కి వచ్చింది. కానీ అక్కడ ఒక్క సినిమా తోనే నిరాశచెంది దక్షిణాదికి చేరింది. తొలి తెలుగు చిత్రం 'నువ్వు నాకు నచ్చావ్' సూపర్ హిట్ కావ ంతో ఆర్తీ దశ తిరిగిపోయింది. తెలుగులోనే కాకుండా తమిళంలోనూ అ కాశాలు వెతుక్కుంటూ ఆమెని చేరుతున్నాయి ప్పుడు. ప్రశాంత్ సరసన 'వి న్నర్' అనే తమిళ చిత్రంలో హీరోయిన్‌గా నటి స్తోన్న ఆర్తికి అక్కడ కూడా దృష్టం కలిసొచ్చేలానే వుంది.** -శ్వేత

★ ★ ★

''అమ్మా... అనన్యని పెళ్ళి చేసుకోవడానికి నేను సిద్ధమే. పిల్ల నచ్చిందని కబురు చెయ్యండి''

సూరజ్ వంక మతిపోయినట్టు చూశారు శకుంతలా, నారాయణమూర్తి. రెండు గంటల క్రితం చేసుకోను, పిల్ల నాకు నచ్చలేదు అన్నవాడు ఇంతట్లో ఇలా మారి చేసు కుంటాను అంటున్నాడు. ఇంకో రెండు గంటల తర్వాత మళ్ళీ వద్దంటాడా?

''సూరజ్! రెండ్రోజులు బాగా ఆలోచించుకో ఓసారిలా.. ఓసారలా అంటే కుద రదు'' నారాయణమూర్తి హెచ్చరిస్తు న్నట్టుగా అన్నారు.



క్కుంది. ఇల్లు గడవని స్థితిల నాన్న ఫ్రెండ్ ముంబాయిలో ఉద్యో ఇప్పిం చారు. మంచి జీతం.. ఇంకో గురు అమ్మాయిలతో ఉండేదాన్ని. ర్వాలేదు ఇల్లు ఎలాగో నడుస్తోంది అను నే సమ యంలో నాకు ఉద్యోగం వది య్యక తప్ప లేదు. మేనేజర్ కళ్ళు నా పనిపీ ద కన్నా నామీద ఎక్కువగా ఉండేవి. అ బారి నుంచి తప్పించుకోవడానికి ఉ ్యోగం వద లక తప్పలేదు. ఇల్లు అంతంత మాత్రంగా నా జీతం మీదే నడుస్తోంది. వె క్కి రాలేను. వేరే ఉద్యోగమూ దొ కలేదు. నా రూమ్మేట్ నన్ను ఓ సంస్థకి ప రిచయం చేసింది. డబ్బు అవసరం.. ప్పు, ఒప్పుల గురించి ఆలోచించని లేదు. శారీరక వ్యభిచారం కన్నా ఏదైన పర్వాలేదు అన్పించింది అప్పుడు నా మన పరిస్థితి అంతే. గడ్డురోజులు గట్టెక్కిప యాయి. తమ్ముడి చదువయి చిన్న ఉద్ గంలో కుదురుకున్నాడు. మీరు... మీ ..నన్ను నిరాకరించడానికి ఏ కారణం ప్పినా పర్వా లేదు. కానీ దయచేసి నిజాన్ని మాత్రం చెప్పవద్దు. నాకోసం అడగటం లేదు. నాన్న

తనకు అంటని మాలిన్యం అన న్యకి మాత్రం ఎందుకంటుకుం టుంది. ఇదేమంత తప్పు అని. తనూ చాపల్యం కొద్దీ ఎన్నిసార్లు ఫోన్‌లో మాట్లాడలేదు తనతో. నిజానికి తను, రఘులాంటి వాళ్ళు చేసేది తప్పు. అవసరం కొద్దీ అలాంటి వలయాల్లో ఇరుక్కున్న ఆడపిల్లలదేం తప్పు?

''గట్టిగానే చెప్తున్నాను. వాళ్ళకి ముహూర్తం పెట్టించమని కబురుచె య్యండి'' సూరజ్ ధృడంగా అన్నాడు.

★ ★ ★

పెళ్ళయ్యాక సూరజ్, అనన్య ఏకాంతంగా ఉన్నప్పుడు అనన్య మొదటగా అడిగింది.

''నన్ను ఎందుకని అన్నీ తెలిసీ పెళ్ళి చేసుకున్నారు?'' అని.

''నేను బుచ్చబ్బాయిని కాను అని నిరూపించుకోవడానికి'' సూరజ్ అల్లరిగా అంటూంటే అనన్య అందంగా సిగ్గుపడింది.

★